నేటి దినపత్రిక సూర్య www.suryaa.com
18వ వసంతంలోకి.. www.suryaa.com
EVENING EDITION
నేటి దినపత్రిక సూర్య www.suryaa.com
4PM www.suryaa.com
బుధవారం 17-09-2025 పేజీలు: 02




## 'మార్కో' హీరోతో మోడీ బయోపిక్.. మా వందేగా భారీ అనౌన్సమెంట్!

ప్రస్తుత భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75 వ పుట్టినరోజు సందర్భంగా అనేకమంది సినీ సహా రాజకీయ ప్రముఖులు తనకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్న సంగతి తెలిసిందే. ఇక వాటితో పాటుగా ఓ భారీ అనౌన్సమెంట్ కూడా ఇపుడు వచ్చింది. నరేంద్రమోడీ బయోపిక్ ని సిల్వర్ కాస్ట్ క్రియేషన్స్ వారు ఒక పాన్ వరల్డ్ సినిమాగా గ్రాండ్ అనౌన్సమెంట్ ని అందించారు. మలయాళ టాలెంటెడ్ హీరో ఉన్ని ముకుందన్ నరేంద్రమోడీ పాత్రని చేయనుండగా ఒక ఇంట్రెస్టింగ్ ప్రీ లుక్ పోస్టర్ తో "మా వందే" అనే టైటిల్ ని రివీల్ చేశారు. ఇక ఇందులో 'ఎన్నో పోరాటాల కన్నా తల్లి సంకల్పం గొప్పది' అనే నరేంద్రమోడీ మాట ట్యాగ్ లైన్ గా కనిపిస్తుంది. మరి ఈ సినిమాని ప్రధాన పాన్ ఇండియా భాషల్లోనే కాకుండా ఇంగ్లీష్ లో కూడా రిలీజ్ చేస్తున్నట్టుగా కన్ఫర్మ్ చేశారు. ఇక ఈ చిత్రాన్ని క్రాంతి కుమార్ సి హెచ్ దర్శకత్వం వహించనుండగా రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు అలాగే కేకే సెంథిల్ కుమార్ ఈ సినిమాకి కెమెరా వర్క్ అందిస్తుండడం విశేషం. ఇలా ప్యాకెడ్ గా ఈ ప్రాజెక్ట్ ని మేకర్స్ అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్లాన్ చేస్తున్నారు.

# ప్రజలే రాసుకున్న పోరాట చరిత్ర మనది

## రేవంత్ రెడ్డి



సాయుధ పోరాటంలో మహిళల పాత్ర ఎనలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. చాకలి ఐలమ్మ, మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమలాదేవి సాయుధ పోరాటం పాల్గొన్నారని గుర్తు చేశారు. ప్రజలే రాసుకున్న పోరాట చరిత్ర తెలంగాణది అని ప్రశంసించారు. గన్‌పార్క్‌లో అమరవీరులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. అనంతరం పబ్లిక్ గార్డెన్స్‌లో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా రేవంత్ ప్రసంగించారు. ప్రజలందరికీ ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచ ఉద్యమాల చరిత్రలో తెలంగాణ సాయుధ పోరాటం గొప్పదని, తెలంగాణ చరిత్రకు శ్రీకారం చుట్టిన శుభదినమని, బానిసత్వ సంకెళ్లను తెంచడానికి అమరులైన వారికి నివాళులర్పిస్తున్నామని, నాటి సాయుధ పోరాట స్ఫూర్తితోనే ఇప్పుడు ప్రజాపాలన సాధించుకున్నామని, కష్టమో, నష్టమో ప్రజలతో పంచుకుంటున్నామన్నారు. ప్రపంచ ఉద్యమాల్లో సువర్ణాక్షరాలతో లిఖించదగిన పోరాటం మనదన్నారు. డ్వాక్రా ఉత్పత్తుల విక్రయానికి మరిన్ని మహిళా మార్టులు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. రైతుల కోసం తీసుకొచ్చే పథకాలు సరికొత్త ఒరవడిని సృష్టిస్తున్నాయని, ఏ రాష్ట్రంలో చేయని విధంగా రైతులకు మేలు చేస్తున్నామని, ఆర్థిక ఇబ్బందులున్నా రైతుల సంక్షేమం విషయం రాజీ పడడంలేదని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.సాగు మోటార్లకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, పారదర్శకంగా పోటీ పరీక్షలు నిర్వహించి వేగంగా ఫలితాలు వెల్లడించామని, సివిల్స్ పరీక్షలు రాసేవారికి ఆర్థిక సహాయం అందిస్తున్నామని, గత ప్రభుత్వం ధరణితో రెవెన్యూ వ్యవస్థ అస్తవ్యస్తమైందని మండిపడ్డారు. తమ ప్రభుత్వం వచ్చాక భూభారతి చట్టం తీసుకొచ్చి సమర్థవంతంగా అమలు చేస్తున్నామన్నారు. సాయుధ పోరాట స్ఫూర్తితోనే నిన్నటి నియంత పాలనను పక్కనపెట్టామన్నారు. బంధుప్రీతి, ఆశ్రిత పక్షపాతానికి తమ పాలనలో తావులేదని, స్వేచ్ఛ, సమాన అవకాశాలు, సామాజిక న్యాయంలో రోల్ మోడల్‌గా ఉన్నామని రేవంత్ రెడ్డి తెలియజేశారు.




## హీరో విజయ్ పర్యటనలో మార్పు

తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధ్యక్షుడు, నటుడు విజయ్ రోజుకు రెండు జిల్లాల్లో మాత్రమే ప్రచారం చేయనున్నారు. గతంలో విజయ్ పర్యటన కోసం తయారు చేసిన రూట్‌మ్యాప్‌లో స్వల్ప మార్పులు చేపట్టినట్లు ఆ పార్టీ నిర్వాహకులు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని 'ప్రజలతో భేటీ' అనే నినాదంతో ఈ నెల 13న తిరుచ్చిలో విజయ్ తన పర్యటనకు శ్రీకారం చుట్టారు.ఆ రోజు తిరుచ్చి, పెరంబలూరు, అరియలూరు మూడు జిల్లాల్లో విజయ్ పర్యటిస్తారని పార్టీ ప్రకటించింది. అయితే తిరుచ్చి, అరియలూరు ప్రాంతాల్లో రద్దీ కారణంగా నిర్ణీతకాలం కంటే ప్రచారానికి ఎక్కువ సమయం పట్టింది. ఇందువల్ల పెరంబలూరు పర్యటన విజయ్ రద్దు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో 20వ తేదీ తిరువారూర్, నాగపట్నం జిల్లాల్లో ఆయన పర్యటిస్తారని పార్టీ కార్యాలయం తెలిపింది.




## డెహ్రాడూన్ లో క్లౌడ్ బరస్ట్... నదిలో చిక్కుకున్న వాహనాలు

ఉత్తరాఖండ్ రాష్ట్రంలో డెహ్రాడూన్‌లో క్లౌడ్ బరస్ట్ జరిగింది. కుండపోత వర్షాలు కురవడంతో సహస్రధారా నదితో వాగులు వంకలు వరదల్లో ప్రమాద స్థాయిని దాటి ప్రహిస్తున్నాయి. వరదల్లో వాహనాలు చిక్కుకున్నాయి. ఒక్కసారిగా రహదారులపై వరద ఉప్పొంగడంతో వాహనాలు చిక్కుకున్నాయి. ఈ నేపథ్యంలోనే బాధితులను కాపాడేందుకు రెస్క్యూ సిబ్బంది రంగంలోకి దిగారు. వరదల్లో చిక్కుకున్న వారిని తాళ్ల సహాయంతో బయటకు తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. ఉత్తర భారతంలో భారీ వర్షలు కురవడంతో లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, జమ్మూ కశ్మీర్ రాష్ట్రాలో భారీ వర్షాలు కురవడంతో కొండచరియలు విరిగిపడుతున్నాయి. ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్ ప్రాంతం వికాస్‌నగర్‌లో అసన్ నది పోటెత్తడంతో వరదల్లో 14 మంది గల్లంతైన విషయం తెలిసిందే. 14 మంది కూలీలతో ఉన్న ట్రాక్టర్ కొట్టుకపోయింది. నది ఒడ్డున మైనింగ్ పనుల కోసం ట్రాక్టర్‌లో 14 మంది కూలీలు వెళ్లారు. వారిలో ఒకరు మృతి చెందగా మరో వ్యక్తి గాయాలతో బయటపడ్డాడు. మిగిలిన 12 మంది కోసం రెస్క్యూ బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయి.



## అన్న కూతురుకు న్యూడ్ వీడియోలు పంపించి... బాబాయ్ లైంగిక వేధింపులు

కూతురు వరసయ్యే యువతికి బాబాయి వాట్సాప్ లో వీడియో కాల్స్, అర్ధనగ్న ఫోటోలు, అసభ్యకర మెసేజ్ పంపి లైంగికంగా వేధించాడు. ఈ సంఘటన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పశ్చిమగోదావరి జిల్లా పెనుకొండ మండలంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం_ _ _ పెనుకొండ మండలంలో ఓ గ్రామానికి చెందిన బాబాయ్ వెంకట్ రెడ్డి తన అన్న కూతురిని ఫోన్ లో లైంగిక వేధించాడు. అర్ధరాత్రి యువతికి న్యూడ్ వీడియో కాల్స్ చేస్తూ అసభ్యకర మెసేజ్ లు బాబాయ్ పంపించాడు. లైంగిక వేధింపులు తాళలేక కియా పోలీసులకు యువతి ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. బాబాయే కదా అని ఫోన్ నెంబర్ ఇచ్చిన పాపానికి ప్రైవేట్ పార్ట్స్ ఫోటో తీసి యువతికి వెంకట్ రెడ్డి పంపాడు. పిన్ని ఊరికి వెళ్ళింది అంటూ అసభ్యకర మెసేజ్ లు కూడా పంపించాడు. అశ్లీల ఫోటోలు పంపిన బాబాయ్ కోసం పోలీసుల గాలింపు చర్యలు చేపట్టారు.



## ప్రిక్వార్టర్స్‌కు సింధు

భారత స్టార్ షట్లర్ పీవీ సింధు చైనా మాస్టర్స్ సూపర్ 750 టోర్నీలో శుభారంభం చేసింది. బుధవారం జరిగిన మహిళల సింగిల్స్ తొలి రౌండ్‌లో ఆమె.. 21-4, 21-10తో డెన్మార్క్‌కు చెందిన జాకొబ్సెన్‌పై అలవోక విజయం సాధించింది. పురుషుల సింగిల్స్ తొలి రౌండ్‌లో ఆయుష్.. 19-21, 21-12, 16-21తో చౌ టీన్ చెన్ (చైనీస్ తైఫీ) చేతిలో ఓటమిపాలయ్యాడు. మిక్స్‌డ్ డబుల్స్‌లో రోహన్-రుత్విక ద్వయం 17-21, 11-21తో షిమొగమి-హొబర (జపాన్) జోడీ చేతిలో ఓడింది.



## సత్తాచాటిన కుశారె



ప్రతిష్టాత్మక ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో భారత యువ అథ్లెట్ సర్వేశ్ కుశారె సత్తాచాటాడు. మంగళవారం జరిగిన పురుషుల హైజంప్ ఫైనల్లో కుశారె తన వ్యక్తిగత అత్యుత్తమ ప్రదర్శన(2.28మీ) కనబరుస్తూ ఆరో స్థానంలో నిలిచాడు. ఈ క్రమంలో సెంటీమీటర్ తేడాతో సరికొత్త జాతీయ రికార్డు నెలకొల్పే అవకాశాన్ని చేజార్చుకున్నాడు. ఫైనల్‌కు అర్హత సాధించిన తొలి భారత హైజంపర్‌గా నిలిచిన కుశారె ప్రత్యర్థులకు దీటైన పోటీనివ్వడంలో సఫలమయ్యాడు. నాసిక్(మహారాష్ట్ర)లోని సాధారణ ఉల్లిరైతు కుటుంబానికి చెందిన 30 ఏండ్ల కుశారె మెగాటోర్నీలో అంచనాలకు మించి రాణించాడు. 2022లో నమోదు చేసిన తన అత్యుత్తమ ప్రదర్శన(2.27మీ)ను తాజాగా మూడో ప్రయత్నంలో అధిగమించి ఔరా అనిపించాడు. అయితే 2.31మీటర్ల ఎత్తు దూకడంలో విఫలమైన కుశారె ముందంజ వేయలేకపోయాడు. తొలి ప్రయత్నంలో 2.20మీటర్లు దూకిన కుశారె..ఆ తర్వాత 2.24మీటర్లు ఆ పై 2.28మీటర్లు ఎగిరేందుకు మూడో ప్రయత్నంలో సఫలమయ్యాడు.

## సమంత హాట్ లుక్స్

ఒకప్పుడు ఏడాదికి కనీసం రెండు మూడు సినిమాలు చేస్తూ వచ్చిన సమంత.. రెండేళ్లుగా అస్సలు తెలుగు ఇండస్ట్రీ వైపు చూడట్లేదు. ఇంకా చెప్పాలంటే ఏ ఇండస్ట్రీలోనూ నటించట్లేదు స్యామ్.ఒక్క ముక్కలో చెప్పాలంటే నటిగా స్లో అయ్యి.. నిర్మాతగా బిజీ అవ్వాలని చూస్తున్నారు ఈ బ్యూటీ. ఈ క్రమంలోనే తెలుగులో శుభం సినిమాతో నిర్మాతగా మారారు. సినిమాల కంటే వెబ్ సిరీస్‌ల వైపు ఎక్కువగా అడుగులేస్తున్నారు సమంత. హిందీలో రక్త్ బ్రహ్మాండ్ సిరీస్ చేస్తున్నారిప్పుడు. దీని తర్వాత మరో సిరీస్ కూడా లైన్‌లో ఉంది. మరోవైపు నిర్మాతగానూ కథలు వింటున్నారు.ఈ నేపథ్యంలోనే తెలుగులో మరో సినిమా నిర్మించేందుకు సిద్ధమవుతున్నారు. ప్రస్తుతం మా ఇంటి బంగారం నిర్మిస్తూ.. నటిస్తున్నారు స్యామ్.ప్రొఫెషనల్ లైఫ్ కాసేపు పక్కనబెడితే.. పర్సనల్ లైఫ్‌లోనూ చాలా అప్‌డేట్స్ ఇస్తున్నారు సమంత.

సూర్య www.suryaa.com EVENING EDITION 4PM




# ఆగిన ఆరోగ్యశ్రీ

రాష్ట్రంలో మం గళవారం అర్ధరాత్రి నుంచి ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేస్తున్నట్లు ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రుల అసోసియేషన్ వద్దిరాజు రాకేష్ స్పష్టం చేశా రు. ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిలు పేరుకుపోవడంతోనే ఈ కఠిన నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని ఒక ఒక ప్రకటనలో వెల్లడించారు. గత ఏడాది కాలంగా ఆరోగ్యశ్రీకి, 18 నెలలుగా ఈహెచ్‌ఎస్‌కు సంబంధించిన బి ల్లులను ప్రభుత్వం చెల్లించడం లేదని ఆరోపించారు. పేరుకుపోయిన బకాయిల వల్ల ఆస్పత్రుల నిర్వహణ తీవ్ర భారంగా మారిందని, ఈ పరిస్థితుల్లో సేవలను కొనసాగించలేమని వి వరించారు. వాస్తవానికి సెప్టెంబర్ 1 నుంచే సే వలు నిలిపివేస్తామని గత నెల 21న ఆస్పత్రుల యాజమాన్యాలు ప్రభుత్వానికి లేఖ రాశాయి. దీంతో ఆగస్టు 30న ప్రభుత్వం వారితో చర్చలు జరిపింది. ఒకటి రెండు రోజుల్లో కొంత మొత్తాన్ని విడుదల చేస్తామని హామీ ఇవ్వడంతో ఆస్పత్రులు తమ నిర్ణయాన్ని తాత్కాలికంగా వాయిదా వేశాయి. అయితే, 15 రోజులు గడిచినా ప్రభుత్వం నుంచి స్పందన రాకపోవడంతో ఇక సేవలు నిలిపివేయక తప్పడం లేదని ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు అంటున్నాయి.

# హిమాచల్, ఉత్తరాఖండ్‌లో భారీ వర్షాలు.. 18 మంది మృతి

ఉత్తరాఖండ్ రాష్ట్రాన్ని భారీ వర్షాలు ముంచెత్తిన విషయం తెలిసిందే. రాజధాని డెహ్రాడూన్ దాని పరిసర ప్రాంతాల్లో సోమవారం రాత్రి క్లౌడ్ బరస్ట్ సంభవించింది. దీంతో వరదలు సంభవించాయి. సహస్త్రధారలో మంగళవారం వచ్చిన ఆకస్మిక వరదలకు హోటళ్లు, దుకాణాలు, ఇళ్లు కొట్టుకుపోయాయి. జిల్లావ్యాప్తంగా వాణిజ్య సంస్థలు, మౌలిక సదుపాయాలకు తీవ్ర నష్టం జరిగింది. ఈ వరదలకు దాదాపు 15 మంది ప్రాణాలు కోల్పోయారు. పదుల సంఖ్యలో ప్రజలు గల్లంతయ్యారు. నేడు కూడా రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ మేరకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. అటు హిమాచల్ ప్రదేశ్ లోనూ వర్ష బీభత్సం సృష్టించింది. మండి జిల్లాలో కురిసిన కుంభవృష్టికి జనజీవనం స్తంభించిపోయింది. అనేక నదులు, వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. ఈ వర్షాలకు జిల్లాలో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. ఇక రుతుపవనాలు ప్రారంభమైనప్పటి నుంచి అంటే జూన్ 20 నుంచి ఇప్పటి వరకూ రాష్ట్ర వ్యాప్తంగా 417 మంది మరణించారు. 45 మంది గల్లంతయ్యారు. సెప్టెంబర్ 1 నుంచి 16 మధ్య హిమాచల్‌లో 46 శాతం అధిక వర్షపాతం నమోదైంది. నేడు ఐదు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. ఈ మేరకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది.




# మోదీ బర్త్‌డే.. 750 తామర పువ్వులతో పూరీ తీరంలో ప్రత్యేక సైకత శిల్పం

నేడు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 75వ పుట్టినరోజు. ఈ సందర్భంగా పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు ప్రధానికి బర్త్‌డే విషెస్ తెలియజేస్తున్నారు. వారితోపాటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇతర దేశాధినేతలు కూడా మోదీకి శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ప్రముఖ సైకత శిల్పి సుదర్శన్ పట్నాయక్ సైతం ప్రధానికి వినూత్న రీతిలో శుభాకాంక్షలు తెలిపారు. ఒడిశాలోని పూరీ సాగర తీరంలో ప్రత్యేకంగా ఇసుకతో సైకత శిల్పం రూపొందించారు. మోదీ ఫొటోతో 'భారత్ కీ ఉడాన్ మోదీ జీ కే సాథ్' అనే సందేశంతో ఈ శిల్పాన్ని తీర్చిదిద్దారు. ఈ సైకత శిల్పాన్ని 750 తామర పువ్వులతో అలంకరించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలను సుదర్శన్ పట్నాయక్ సోషల్ మీడియా ద్వారా షేర్ చేశారు. ప్రస్తుతం అవి వైరల్ అవుతున్నాయి.

## తెలంగాణలో ఐఏఎస్ అధికారుల బదిలీలు

# ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ




తెలంగాణలో పలు ఐఏఎస్ అధికారుల బదిలీలు జరిగాయి. ఈ మేరకు మంగళవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. హైదరాబాద్ మెట్రో రైలు ఎండీగా సర్ఫరాజ్ అహ్మద్ నియమితులయ్యారు. ఇప్పటివరకు ఈ బాధ్యతలు నిర్వహిస్తున్న ఎన్వీఎస్ రెడ్డికి హెచ్ఆర్ఎం ఎండీగా బాధ్యతలు అప్పగించారు. అదనంగా, ప్రభుత్వ పట్టణ రవాణా సలహాదారుగా ఆయనను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయగా, ఈ పదవిలో ఆయన రెండేళ్ల పాటు కొనసాగనున్నారు. మహిళా, శిశు సంక్షేమశాఖ డైరెక్టర్గా శృతి ఓజాను బదిలీ చేశారు. అలాగే, ఎస్సీ గురుకులాల కార్యదర్శిగా కృష్ణ ఆదిత్యకు అదనపు బాధ్యతలు అప్పగించారు. హెచ్ఎండీఏ కార్యదర్శిగా కోట శ్రీనివాత్సవకు కూడా అదనపు బాధ్యతలు అప్పగించినట్లు ప్రభుత్వం వెల్లడించింది.హెచ్ఎండీఏ జాయింట్ మెట్రోపాలిటన్ కమిషనర్లుగా ఆర్. ఉపేందర్ రెడ్డి, టీ. వెంకన్నలను నియమించారు. హైదరాబాద్ చీఫ్ రేషనింగ్ అధికారిగా ఎం. రాజిరెడ్డి, ఆదిలాబాద్ జిల్లా అదనపు కలెక్టర్గా రాజేశ్వర్ను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# సర్ఫరాజ్‌కు మెట్రో బాధ్యతలు



రాష్ట్ర ప్రభుత్వం మరోసారి కీలక నిర్ణయం తీసుకుంది. పలువురు ఐఏఎస్ అధికారులతో పాటు నాన్ కేడర్ అధికారులను బదిలీ చేసింది. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. చాలా ఏళ్లుగా మెట్రోరైల్ ఎండిగా పనిచేస్తున్న ఎన్వీఎస్ రెడ్డిని ప్రభుత్వ సలహాదారుడిగా (పట్టణ, రవాణా) నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన స్థానంలో హైదరాబాద్ మెట్రోరైల్ ఎండిగా సర్ఫరాజ్ అహ్మద్‌కు ప్రభుత్వం అదనపు బాధ్యతలను అప్పగించింది. ఇక, హెచ్ఎండిఏ సెక్రటరీగా కోటం శ్రీవాత్సకు అదనపు బాధ్యతలను కట్టబెట్టింది. ఇక, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డైరెక్టర్‌గా శృతి ఓజాను తిరిగి నియమించగా, సోషల్ వెల్ఫేర్ సెక్రటరీగా కృష్ణ ఆదిత్య, కో ఆపరేటివ్ డిపార్ట్‌మెంట్‌లో జాయింట్ రిజిస్ట్రార్‌గా పనిచేస్తున్న రాజిరెడ్డిని హైదరాబాద్ చీఫ్ రేషనింగ్ అధికారిగా, ఆదిలాబాద్ జిల్లా అదనపు కలెక్టర్‌గా రాజేశ్వర్‌లను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆదిలాబాద్ జిల్లా పరిషత్ సిఈఓగా ఉన్న జితేందర్‌రెడ్డిని టిడి ఆయిల్‌ఫెడ్ ఎండిగా ప్రభుత్వం బదిలీ చేసింది. ప్రస్తుతం హెచ్ఎండిఏ సెక్రటరీగా బాధ్యతలు స్వీకరిస్తున్న ఉపేందర్ రెడ్డిని హెచ్ఎండిఏ జాయింట్ మెట్రోపాలిటన్ కమిషనర్‌గా (సబ్ అర్బన్ రీజియన్)గా ప్రభుత్వం బదిలీ చేసింది. పోస్టింగ్ కోసం ఎదురుచూస్తున్న ఎస్‌జిఎంసి అధికారి టి.వెంకన్నను హెచ్ఎండిఏలో జాయింట్ మెట్రోపాలిటన్ కమిషనర్ (కోర్ అర్బన్ రీజియన్ అండ్ మెట్రోరైల్)గా నియమిస్తూ సిఎస్ ఉత్తర్వులు జారీ చేశారు.

# రేవంత్ రెడ్డి ఓట్లని అమ్ముకున్నాడు



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో తెలంగాణ కాంగ్రెస్ ఎంపీల ఓట్లను ఆయన బీజేపీకి అమ్ముకున్నారని తీవ్రంగా విమర్శించారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈ విషయంలో రేవంత్ రెడ్డి అడ్డంగా దొరికిపోయారని వ్యాఖ్యానించారు.ఉపరాష్ట్రపతి ఎన్నికల సమయంలో కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ తమ అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డికి 315 ఓట్లు పడ్డాయని ట్వీట్ చేశారని, కానీ వాస్తవానికి ఆయనకు 300 ఓట్లు మాత్రమే వచ్చాయని కౌశిక్ రెడ్డి గుర్తుచేశారు. గల్లంతైన ఆ 15 ఓట్లలో 8 ఓట్లు తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలవేనని ఆయన ఆరోపించారు. ఈ ఎనిమిది మంది ఎంపీలు ఎన్డీఏ అభ్యర్థికి ఓటు వేసి, ఆ తర్వాత కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, నితిన్ గడ్కరీలను కలిశారని తెలిపారు. తనకు ముగ్గురు కాంగ్రెస్ ఎంపీలు స్వయంగా ఈ విషయం చెప్పారని ఆయన పేర్కొన్నారు. ప్రధాని మోదీ, చంద్రబాబులతో ఉన్న సంబంధాల కారణంగానే రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రయోజనాలకు ద్రోహం చేస్తున్నారని కౌశిక్ రెడ్డి ధ్వజమెత్తారు. "రాహుల్ గాంధీ దేశంలో ఓట్ల చోరీ గురించి మాట్లాడుతుంటే, ఇక్కడ తెలంగాణ ముఖ్యమంత్రే ఓట్లను దొంగిలిస్తున్నారు.

# కాజల్ హాట్ లుక్

ప్రస్తుతం సోషల్ మీడియాలో అందాలతో గత్తరలేపుతుంది కాజల్ అగర్వాల్. ఫస్ట్ మూవీతోనే తెలుగులో విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకున్న ఈ అమ్మడు.. ఆతర్వాత బ్యాక్ టూ బ్యాక్ స్టార్ హీరోల సినిమాల్లో అవకాశాలు అందుకుంది. తక్కువ సమయంలోనే స్టార్ స్టేటస్ సంపాదించుకుంది.ఎన్టీఆర్, ప్రభాస్, రామ్ చరణ్, అల్లు అర్జున్ వంటి స్టార్ హీరోల సరసన నటించిన కాజల్.. తెలుగు సినిమా ప్రపంచంలో తనదైన ముద్రవేసింది. అయితే కెరీర్ మంచి ఫాంలో ఉండగానే తన ప్రియుడు గౌతమ్ కిచ్లూను వివాహం చేసుకుంది. ఈ దంపతులకు నీల్ కిచ్లూ జన్మించిన సంగతి తెలిసిందే.పెళ్లి తర్వాత సినిమాలకు బ్రేక్ తీసుకున్న కాజల్.. ఇప్పుడిప్పుడే సెకండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేసింది. ఇటీవలే ఇండియన్ 2 చిత్రంలో నటించింది. ప్రస్తుతం తెలుగులో సరైన అవకాశాల కోసం ఎదురుచూస్తుంది. మరోవైపు సోషల్ మీడియాలో గ్లామర్ ఫోజులతో మతిపోగొట్టేస్తుంది.






# ఐదు రోజుల్లో వంద కోట్ల క్లబ్‌లోకి మిరాయ్

యంగ్ హీరో తేజ సజ్జా నటించిన 'మిరాయ్' సినిమా బాక్సాఫీస్ వద్ద అద్భుత విజయాన్ని నమోదు చేస్తూ, 100 కోట్ల గ్రాస్ మార్కును దాటేసింది. విడుదలైన 5 రోజులలోపే ఈ రికార్డును అందుకోవడం చిత్ర పరిశ్రమను ఆశ్చర్యానికి గురి చేస్తోంది. ఫాంటసీ, యాక్షన్, సూపర్ హీరో జానర్‌ల మేళవింపుతో వచ్చిన ఈ చిత్రం ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటోంది. విడుదలైన ప్రతి రోజు నుండి హౌస్‌ఫుల్ షోస్‌తో నడుస్తున్న ఈ చిత్రం 5 రోజుల్లో వంద కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించడం విశేషం. అమెరికా బాక్సాఫీస్ వద్ద $2 మిలియన్ మార్క్‌ను క్రాస్ చేసింది. ఇండియాలో మంగళవారం ఒక్కరోజే లక్షకుపైగా టికెట్ల అమ్మకం జరిగింది. 'హనుమాన్' బ్లాక్‌బస్టర్ తర్వాత తేజ సజ్జా మరోసారి తన సత్తా చాటాడు. స్టార్ హీరోలు మాత్రమే సాధించగల స్థాయిలో వసూళ్లను సాధిస్తూ అదరగొడుతున్నాడు. కంటెంట్ సెలెక్షన్, కమిట్‌మెంట్‌కి తగిన ప్రతిఫలం అందుకుంటున్నాడు. మిరాయ్ విజయానికి మూల కారణాలుగా దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని అందించిన విజువల్ ట్రీట్, నిర్మాత టి.జి. విశ్వ ప్రసాద్ భారీ నిర్మాణ విలువలు, తేజ సజ్జా డెడికేషన్, అదిరిపోయే పెర్ఫార్మెన్స్, మనోజ్ మంచు విలన్ పాత్రలో పవర్‌ఫుల్ స్క్రీన్ ప్రెజెన్స్ ముఖ్య కారణాలుగా చెప్పవచ్చు. తేజ-మనోజ్ మధ్య యాక్షన్ సీన్‌లు సినిమాకు అదనపు బలాన్ని చేకూర్చాయి. ఈ కాంబినేషన్ యువతను విశేషంగా ఆకట్టుకుంటోంది. మిరాయ్‌లోని ఫాంటసీ ఎలిమెంట్స్, విజువల్స్ పాన్ ఇండియా ప్రేక్షకులకు కనుల విందుగా మారాయి.

# నానో బనానా అడ్డం పెట్టుకొని జరుగుతున్న సైబర్ నేరాలు



సోషల్ మీడియాలో ప్రస్తుతం గూగుల్ జెమిని 'నానో బనానా' అనే కొత్త ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) ట్రెండ్ యువతను విపరీతంగా ఆకర్షిస్తోంది. సాధారణ ఫొటోలను అప్‌లోడ్ చేసి, చిన్న సందేశం ఇస్తే చాలు... క్షణాల్లో వాటిని అద్భుతమైన 3డీ చిత్రాలుగా, యోధుల రూపంలోకి లేదా పాతకాలం నాటి చిత్రాలుగా మార్చేస్తుండటంతో దీనిపై అందరూ ఆసక్తి చూపుతున్నారు. అయితే, ఇదే అదనుగా సైబర్ నేరగాళ్లు రంగంలోకి దిగారు. ఈ ట్రెండ్ పేరుతో నకిలీ యాప్‌లు, లింకులు సృష్టించి అమాయకులను మోసం చేస్తున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజయవాడ పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు హెచ్చరించారు. ఈ మేరకు విజయవాడ పోలీస్ కమిషనరేట్ సోషల్ మీడియాలో ఓ ప్రకటన వెలువరించింది. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న 'నానో బనానా' పేరుతో సైబర్ కేటుగాళ్లు నకిలీ లింకులను సర్క్యులేట్ చేస్తున్నారని పోలీసులు వెల్లడించారు. ఏది అసలు, ఏది నకిలీ అని తెలియక చాలామంది ఈ లింకులను క్లిక్ చేసి మోసపోతున్నారని తెలిపారు. ఆ లింక్‌ను నొక్కగానే వినియోగదారుల ఫోన్ లేదా కంప్యూటర్‌లోకి ప్రమాదకరమైన వైరస్ ప్రవేశిస్తుందని, దీని ద్వారా వ్యక్తిగత ఫొటోలు, బ్యాంకింగ్ వివరాలు, పాస్‌వర్డ్‌లు వంటి సున్నితమైన సమాచారాన్ని నేరగాళ్లు సులభంగా దొంగిలిస్తున్నారని వివరించారు. ఆ తర్వాత బ్యాంకు ఖాతాల్లోని డబ్బును ఖాళీ చేస్తున్నారని తెలిపారు.అసలైన 'నానో బనానా' ఏఐ టూల్ గూగుల్ జెమినీకి చెందినదని స్పష్టం చేశారు.